ప్రజాశక్తి
మంగళవారం 12 నవంబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఇంకెన్నాళ్లీ ఎదురుచూపులు..?

- ఏడాదవుతున్నా రైతులకందని 'మిచౌంగ్' పరిహారం
- పట్టించుకోని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-పెడన: తుపాను ధాటికి తీవ్రంగా నష్టపోయిన రైతులు ప్రభుత్వం అందించే నష్టపరిహారం కోసం ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంది. అసలే అంతంత మాత్రంగా నెట్టుకొస్తున్న వ్యవసాయానికి ఊతం అందించాల్సిన పాలకులు, అధికారులు రైతులకు పరిహారం అందించే విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. పెడన నియోజకవర్గంలోని పెడన పట్టణ, రూరల్ ప్రాంతాల్లోని 20,700 ఎకరాల్లో వ్యవసాయం సాగవుతుంది. రైతులే కాకుండా కౌలు రైతులు కూడా ఈ భూములను సాగు చేస్తున్నారు. అయితే గతేడాది డిసెంబర్ మొదటి వారంలో కురిసిన మిచౌంగ్ తుపాను కారణంగా మండల పరిధిలో 5,100 హెక్టార్లలో వరి పంటకు పూర్తిగా నష్టం వాటిల్లింది. దాదాపు ఎనిమిది వేల మంది రైతులకు అపార నష్టం వాటిల్లింది. దీనిపై స్పందించిన అప్పటి వైసిపి ప్రభుత్వం ఒక్కో ఎకరానికి రూ.6,800 చొప్పున నష్టపరిహారం అందించేందుకు రంగం సిద్ధం చేసింది. అయితే అప్పటి అధికారులు నకిలీ రైతుల పేర్లతో జాబితాను సిద్ధం చేశారు. తదనంతరం నిధులను కూడా విడుదల చేసింది. అదే సమయంలో నకిలీ రైతుల బాగోతం బట్టబయలు (మిగతా 2లో)

జనసేనలోకి నలుగురు వైసిపి కార్పొరేటర్లు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడకు చెందిన నలుగురు వైసిపి కార్పొరేటర్లు సోమవారం జనసేన పార్టీలో చేరారు. ఎన్‌టిఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను నేతృత్వంలో కార్పొరేటర్లు మహదేవ్ అప్పాజి, ఉమ్మడిశెట్టి బహదూర్, ఆదిలక్ష్మి, రాజేష్‌లు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విజయవాడలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి పవన్ సూచించారు.

కుక్కల దాడిలో బాలుడు మృతి

ప్రజాశక్తి- పెనుగంచిప్రోలు

కుక్కల దాడిలో బాలుడు అక్కడికక్కడే మృతిచెందిన విషాద ఘటన సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని పెనుగంచిప్రోలు గ్రామంలోని తుఫాన్ కాలనీకి చెందిన బాలతోటి గోపి, దంపతుల కుమారుడు ఏడాది వయసున్న ప్రేమ్‌కుమార్ ఇంటి బయట ఆడుకుంటుండగా కుక్కలు దాడి చేశాయి. ఒక్కసారిగా 15 కుక్కలు దాడిచేసి పత్తి పొలాల్లోకి ఈడ్చుకెళ్లిపోయాయి. దీంతో బాలుడు బాలతోటి ప్రేమకుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుపక్కలవారు కుక్కలను వెంబడించగా పొలాల్లో బాలుడిని వదిలేసి కుక్కలు పారిపోయాయి. కుటుంబీకులు వెంటనే హుటాహుటిన నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రగాయాలతో బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పెళ్లైన పది సంవత్సరాలకు ప్రేమ్‌కుమార్ పుట్టాడని, (మిగతా 2లో)

బిజెపితో ప్రజాస్వామ్యానికి ముప్పు

- అమరావతి అప్పుపై అసెంబ్లీలో చర్చించాలి
- ప్రజాచైతన్య సభలో బివి రాఘవులు

...వార్త మెయిన్‌లో

నేడు 'నూతన కౌలు చట్టం'పై చర్చాగోష్టి

విజయవాడ: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గతంలో వైసిపి ప్రభుత్వం తెచ్చిన పంట సాగుదారుల హక్కుల చట్టం-2019ని రద్దు చేసి దాని స్థానంలో ఆంధ్రప్రదేశ్ సాగుదారుల హక్కుల చట్టం-2024 తీసుకొస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో 'నూతన కౌలుచట్టం- సవరణలు- ప్రత్యామ్నాయాలు'పై చర్చాగోష్టి నిర్వహిస్తున్నట్లు ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, కార్యదర్శి ఎం.హరిబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12వ తేదీ మంగళవారం ఉదయం పది గంటలకు విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే చర్చాగోష్టిలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవరావు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. కౌలు రైతులు, రైతులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

'హరివిల్లు'కు విశేష స్పందన

వార్త 2లో

బడ్జెట్‌లో విజయవాడపై సీతకన్ను

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరంపై ఈ బడ్జెట్‌లో సీతకన్ను పడింది. తక్షణమే పలు రకాల పథకాలు, అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉన్నా నిధులు మాత్రం ప్రభుత్వం కేటాయింపులు చేయలేదు. ప్రచారం ఆర్భాటం తప్పా...ఆచరణ సూన్యం అన్నట్లుగా బడ్జెట్ కేటాయింపులు నిరూపిస్తున్నాయి. ప్రధానంగా విజయవాడ నగరానికి ఎంతో ముఖ్యమైన, అవసరమైన స్ట్రామ్ వాటర్ డ్రైయినేజీ స్కీమ్ నిధులు లేక ఏళ్ల తరబడి నిలిచిపోయింది. రూ. 461 కోట్ల అంచనా విలువ కల్గిన ఈ స్కీమ్‌లో రూ. 289 కోట్లు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం వద్దనే ఉన్నాయి. ఆ నిధులను ఈ బడ్జెట్‌లో చూపించలేదు. తమను గెలిపిస్తే స్ట్రామ్ వాటర్ డ్రైయినేజీ స్కీమ్‌ను పూర్తి చేస్తామని స్థానిక ప్రజాప్రతినిధులు గత ఎన్నికల ప్రచారం సమయములో వెల్లడించారు. అయినా ఈ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంతో ఈ స్కీమ్ ముందుకు అడుగు వేసే పరిస్థితిలేకుండా పోయింది. ఇదే స్కీమ్‌పై కొద్ది రోజుల క్రితం ఎల్అండ్‌టి కంపెనీ ప్రతినిధులు విజయవాడ నగర కమిషనర్ ధ్యానచంద్రను కలిసి, గతంలో చేసిన వర్క్సుకు సంబంధించిన రూ. 29 కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లిస్తే వెంటనే పనులు ప్రారంభిస్తామని వారు వ్యక్తం చేసినట్లు తెలిసింది. అలాగే బుడమేరు వరద నివారణా చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొంత కసరత్తు చేసింది. కానీ చేయాల్సిన పనులకు ఈ బడ్జెట్‌లో నిధుల కేటాయింపు చూపించలేదు. దీంతో బుడమేరు వరద నివారణ చర్యల కథ కంచికి చేరినట్లుగానే ఉంది. అలాగే నగర విస్తరణలో భాగంగా శివారు ప్రాంతాలు, నగరంలోని ఆయా ప్రాంతాల్లో అవసరమైన మంచినీటి సరఫరా, డ్రైయినేజీ, రహదారుల విస్తరణ తదితర వాటికి పైసా కూడా కేటాయింపులు చేయలేదు. ముఖ్యంగా సింగ్‌నగర్ రెండవ (మిగతా 2లో)

అభివృద్ధి, పథకాలకు నిధులు నిల్

- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరంతో పాటు ఎన్‌టిఆర్ జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మొండిచేయి చూపిందని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్-దానిలో ఎన్‌టిఆర్ జిల్లాకు చేసిన కేటాయింపులపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. 'బుడమేరు వరద నివారణతో పాటు వరద బాధితులకు పూర్తి స్థాయిలో సాయం కోసం ఈ బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జీరో. విటిపిఎస్ పొల్యూషన్ నివారణకు రూ.500 కోట్లు అవసరమని సాంకేతిక నిపుణులు చేసిన సూచనలు, సలహాల మేరకు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. విటిపిఎస్ పొల్యూషన్ కారణంగా కొండపల్లి, (మిగతా 2లో)

విద్యార్థినులతో పారిశుద్ధ్య పనులు

• తల్లిదండ్రుల వద్ద కన్నీటి పర్యంతం • సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్

పాఠశాల సిబ్బందికి ఎస్ఐ కౌన్సెలింగ్

పాఠశాల వద్ద తల్లిదండ్రుల ఆందోళన

ప్రజాశక్తి-గుడివాడ

విద్యార్థినులతో మరుగుదొడ్లు శుభ్రం చేయించిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ ఘటన గుడివాడ రూరల్ మండలంలోని మోటూరు గ్రామంలోని డా. బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో చోటుచేసుకుంది. దీంతో గుడివాడ రూరల్ ఎస్ఐ ఎన్.చంటిబాబు సోమవారం పాఠశాల సిబ్బందికి కౌన్సెలింగ్ ఇచ్చారు. దీనికి సంబంధించి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం... 6 నుంచి 10వ తరగతి విద్యార్థినులు ఈ పాఠశాలలో చదువుతున్నారు. ఆదివారం విద్యార్థినులను చూసేందుకు వచ్చిన తల్లిదండ్రుల వద్ద వారు తమ గోడు వెళ్లబోసుకున్నారు. దీంతో తల్లిదండ్రులు పాఠశాలలో మరుగుదొడ్ల దుస్థితి, అపరిశుభ్ర వాతావరణాన్ని వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌తో వాగ్వాదానికి దిగారు. అక్కడున్న పరిస్థితులను ఏడో తరగతి విద్యార్థిని చేతులు జోడించి అధికారులకు విజ్ఞప్తి చేసింది. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉంటున్నాయని, ఆహారంలో పురుగులు ఉంటున్నాయని, డైనింగ్ హాలు బాగోలేదని, తాగునీరు రాక పైఅంతస్తు నుంచి నీరు మోసుకెళ్తుంటే కాళ్లు లాగుతున్నాయని వివరించింది. ఈ విషయాలు తల్లిదండ్రులకు చెబితే తమను టీచర్లు శిక్షిస్తున్నారని కన్నీటి పర్యంతమైంది. పారశుధ్య కార్మికులు ఇటీవల మానేయడం వల్ల విద్యార్థినులతోనే మరుగుదొడ్లు కడిగిస్తున్నారని, వారు కడగలేక ఏడుస్తున్నారని ఓ తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. మరుగుదొడ్లకు తలుపులు లేక పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గురుకుల విద్యాశాఖ అధికారులు తక్షణం స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. దీనిపై పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ బి.వి.దేవిని వివరణ కోరగా పారిశుధ్య సిబ్బందిని ఇటీవలే ఏర్పాటు చేసుకున్నామని, మరుగుదొడ్లను విద్యార్థినులతో కడిగించడం లేదని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

ఇంకెన్నాళ్లీ ఎదురుచూపులు..?

కావడంతో అప్పటి ఏవో శ్రీనివాసరావుతో పాటు ఇద్దరు విఏఏలను సస్పెండ్ చేశారు. అంతేకాకుండా రైతులకు చెందాల్సిన నష్టపరిహారం ఉన్నతాధికారులు నిలుపుదల చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆ నష్టపరిహారం పూర్తి స్థాయిలో రైతులు అందలేదు. ఇది మరువక ముందే గత నాలుగు నెలల క్రితం కురిసిన వర్షాల కారణంగా 33 శాతానికి పైగా 8,055 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. పంట నష్టం నివేదిక సమర్పించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో కింది స్థాయి అధికారులు నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. రెండు మూడు నెలలు దాటినా నేటికీ రైతులకు పరిహారం అందలేదు. దీంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు. ఈ విషయంపై ఇన్చార్జి ఎపిఓ నూరిన్నీసాను వివరణ కోరగా మిచౌంగ్ నష్ట పరిహారం గురించి తనకు తెలియదని, ఇటీవల కోసం కురిసిన వర్షాలు కారణంగా నష్టపోయిన రైతుల జాబితాను ప్రభుత్వాన్ని పంపామని చెప్పారు.

కార్యాలయాల చుట్టూ తిరిగి అలసిపోయా
దాసరి వీరబాబు, రైతు

గతేడాది డిసెంబర్, ఈ ఏడాది మూడు నెలల క్రితం ఒకసారి అకాల వర్షాల కారణంగా పంట పూర్తిగా దెబ్బతింది. ఈ రెండు సార్లలో ఒకసారి కూడా నష్టపరిహారం అందలేదు. కార్యాలయాల చుట్టూ తిరిగి అలసిపోయా. నష్టపరిహారం విషయంపై ఉన్నతాధికారులు స్పందించాలి.

అప్పుల్లో కూరుకుపోయా
పాలంకి వెంకట మహేష్, రైతు

వరుసగా అకాల వర్షాలు కారణంగా రెండుసార్లు పంట పాడైపోయింది. ఇప్పటికే పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయాం. ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తే కొంత ఊరట కలుగుతుంది.

కుక్కల దాడిలో బాలుడు మృతి

కుక్కల దాడిలో మృతిచెందడాన్ని జీర్ణించుకోలేని తల్లిదండ్రుల రోదన చూపరులను కంటతడి పెట్టించింది. బాధిత కుటుంబాన్ని జగ్గయ్యపేట ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరామర్శించారు.

ఘటన దురదృష్టకరం: ఎంపి

విజయవాడ: జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు గ్రామంలో తుఫాన్ కాలనీలో వీధి కుక్కలు దాడిలో రెండేళ్ల బాలుడు ప్రేమకుమార్ మతి చెందిన విషయం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురి అయినట్లు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ సోమవారం విడుదల చేసిన ప్రకటన లో తెలిపారు. మతి చెందిన ప్రేమకుమార్ తల్లిదండ్రులకు తన సానుభూతి తెలియపర్చారు. ఇలాంటి సంఘటన జరగటం చాలా దురదష్టకరమన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే మున్సిపల్ శాఖ, పంచాయతీ అధికారులకు గ్రామాల్లో కుక్కల బెడద తొలగించాలని ఆదేశించారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా వుండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వెటర్నరీ, జిల్లా వైద్యాధికారులతో సమిష్టి నిర్ణయం తీసుకుని చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపి కేశినేని శివనాథ్ కోరారు.

బడ్జెట్‌లో విజయవాడపై సీతకన్ను

ఫ్లైఓర్ నిర్మాణం, గుణదల ఫ్లైఓవర్, ఆర్‌ఆర్‌పేట ఆయుబి నిర్మాణం, ఇతర పలు నిర్మాణాలకు వందల కోట్లు నిధులు అవసరంకాగా, ఈ బడ్జెట్ లో మొండిచెయ్యి ఎదురయింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన రహదారులు, డ్రైయిన్లు, మంచినీటి పైప్‌లైన్లు, ఇతర పలు రకాల పనుల మరమ్మతులకు నిధులు లేవు. పలు ఎస్‌టిపిలు శిధిలావస్థకు చేరాయి. టిడ్కో గృహాల మరమ్మతు పనులకు నిధుల కేటాయింపు లేవు. రాజధాని అమరావతికి కూతవేటు దూరమే గాక ప్రస్తుతం ఈ నగరంలో గవర్నర్ దగ్గర నుంచి మంత్రులు, సెక్రటరీలు, ఇతర విఐపిలు నివాసాలుంటున్నారు. ట్రాఫిక్ రోజు రోజుకు పెరిగిపోతూనే ఉంది. ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. రహదారుల విస్తరణ, ఫ్లైఓవర్ల నిర్మాణంనకు నిధులు లేవు. మెట్రో ట్రైన్ లైన్ వ్యవహారం పేపర్లకే పరిమితం అయింది. ఈ బడ్జెట్‌లోనన్నా కేటాయింపులు జరగలేదు. స్థానిక ప్రజాప్రతిధులు ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి కేటాయింపులు చేయిస్తారనుకున్న నగర వాసులకు తీవ్ర నిరాశ ఎదురైంది.

'హరివిల్లు'కు విశేష స్పందన

ప్రజాశక్తి-విజయవాడ

బాలల దినోత్సవం సందర్భంగా ఫోరమ్ ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక, ఎస్‌బిఐ లైఫ్ వారి సౌజన్యంతో నిర్వహించిన 'హరివిల్లు' చిన్నారుల రంగుల పండుగ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఆదివారం విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విజయవాడ నగరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి వందకు పైగా పాఠశాలల నుండి 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సబ్ జూనియర్స్ (1, 2, 3 తరగతులు) ఇచ్చిన చిత్రానికి రంగులు వేశారు. జూనియర్స్ (4, 5, 6 తరగతులు) చిత్రంలో కొంత భాగం ఇవ్వగా మిగిలినది వారు పూర్తి చేసి రంగులు వేశారు. సీనియర్స్ (7, 8, 9, 10 తరగతులు) ముందు ఉంచిన వస్తువులను చూసి, వాటిని అద్భుతంగా చిత్రీకరించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు అందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఈ నెల 14వ తేదీన బాలోత్సవ్ భవనంలో బహుమతులు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ ఆర్టిస్ట్స్ అధ్యక్ష, కార్యదర్శులు అనుమకొండ సునీల్‌కుమార్, ఎస్‌పి మల్లిక్, ప్రముఖ చిత్రకారులు అరసవల్లి గిరిధర్, కోశాధికారి రమేష్, మైక్రో చిత్ర కారుడు ఇ.శ్రావణ్ కుమార్, జాషువా సాంస్కృతిక వేదిక నుండి జి.నారాయణ, మహిళా విభాగం కన్వీనర్ అరసవిల్లి సంధ్య, చిత్రకారులు స్వాతి పూర్ణిమ, సుధారాణి, ప్రముఖ కవి అనిల్ డ్యాని తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, పథకాలకు నిధులు నిల్

ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీతో పాటు చుట్టుపక్కల 10 గ్రామాల ప్రజలు సుమారు లక్ష మంది వరకు విటిడిపి బూడిద, పొల్యూషన్ బారిన పడుతున్నారు. దీని ప్రభావం, ప్రమాదం రాజధానిపై కూడా ఉంటుంది. పొల్యూషన్‌ను నిలువరించాలని పలు ఉద్యమాలు జరిగాయి. అయినా ఇంతటి ప్రాధాన్యత కల్గిన దానికి కూడా బడ్జెట్‌లో కేటాయింపులు పైసా కూడా చేయలేదు. ఎ కొండూరు మండలం, గంపలగూడెం, తదితర మండలాల పరిధిలో పదుల సంఖ్యలోని గ్రామాల ప్రజలు కిడ్నీ వ్యాధితో మృత్యువాత పడుతున్నారు. ప్రధానంగా నీటి కాలుష్యం, ఫ్లోరిన్ శాతం పెరిగిపోయి కిడ్నీలు దెబ్బతింటున్నాయి. అనేక మంది మృత్యువాత పడ్డారు. ఈ సమస్యకు పరిష్కారం కృష్ణా వాటర్‌ను తరలించి, ఇంటింటికీ కుళాయిల ద్వారా సరఫరా చేయడానికి రూ.635 కోట్లు కేటాయిస్తున్నట్లు గత టిడిపి ప్రభుత్వంలోనే ఆనాడు, ఈ నాడు కూడా మంత్రిగా ఉన్న నారా లోకేష్ ప్రకటించడమే తప్పా...ఈ బడ్జెట్‌లో పైసా కూడా కేటాయింపులు చేయలేదు. పాలేరుకు వరదలు రావడం, అలాగే బుడమేరు పరివాహక ప్రాంతంలోని పలు గ్రామాల పరిధిలో చెరువులు తెగిపోయి వ్యవసాయ భూములు, చెరువులు కొట్టుకుపోయాయి. వ్యవసాయ భూములు కోతకు గురయ్యాయి. భూములు లెవల్ చేయడానికి, వాటిని అన్ని విధాలుగా బాగు చేయడానికి ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. అలాగే గంపలగూడెం వద్ద కట్టలేరు వాగుపై చప్టా కొట్టుకుపోయి ఏడు సంవత్సరాలయింది. ప్రతి వర్షాకాలంలో వరదలు రావడం, రాకపోకలు నిలిచిపోతున్నాయి. 20 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై బ్రిడ్జీ నిర్మాణానికి రూ. 30 కోట్లు అవసరం కాగా బడ్జెట్ కేటాయింపులు చేయలేదు. జిల్లాలో రెండున్నర లక్షల మందిగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకు గుదిబండగా తయారయిన మెమో నెంబర్ 1214ను రద్దు చేసి, సంక్షేమ బోర్డు ద్వారా పథకాలను అమలు చేయాలని ఏళ్ల తరబడి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద ఎత్తున కార్మికులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. అయినా ఈ బడ్జెట్‌లో వారి సంక్షేమం కోసం పైసా కేటాయింపులు చేయలేదు. కానీ భవన నిర్మాణ కార్మికుల బోర్డు సలహాకు చైర్మన్‌గా విజయవాడకు చెందిన టిడిపి నాయకులకు పదవి దక్కింది. నేటికీ రూపాయి పరిహారం లేదు. విజయవాడ సిటీతో పాటు తిరువూరు, జగ్గయ్యపేట తదితర మునిసిపల్ కేంద్రాల్లో వేలాది టిడ్కో గృహాలు 25 శాతం నుంచి 30 శాతం వరకు ఇంకా మరమ్మతు పనులు చేయించాల్సి ఉంది. కానీ వాటి మరమ్మతుపనులకు ఒక్క రూపాయి కూడా కేటాయింపులు చేయలేదు. అలాగే ఏళ్ల తరబడి విజయవాడ నగరంలో అర్థాంతరంగా నిలిచిపోయిన స్ట్రామ్ వాటర్ డ్రైయినేజి స్కీమ్‌కు రూ. 289 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్నా...వాటిని బడ్జెట్‌లో కేటాయించినట్లు చూపించలేదు. ఇలా అనేక స్కీమ్సకు, అభివృద్ధి పనులకు నిధులు జీరో చూపించారు' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి

మచిలీపట్నం మండలం లోని ఎస్.ఎన్. గొల్లపాలెం గ్రామానికి చెందిన చోరగుడి కాంతిరేఖ D/o రామచంద్రరావుకు చెందిన ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్ మరియు స్టడీ సర్టిఫికెట్స్ పోయినవి. 05-10-2024 తేదీన ఎస్.ఎన్.గొల్లపాలెం గ్రామం నుండి మచిలీపట్నం బైక్ పై వెళ్ళుతుండగా మార్గమధ్యంలో పోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

చోరగుడి కాంతిరేఖ D/o రామచంద్రరావు,
డోర్ నెంబర్ 4-1, ఎస్.ఎన్.గొల్లపాలెం,
మచిలీపట్నం మండలం,
కృష్ణాజిల్లా.
ఫోన్ నెంబర్.9395545558.

CHANGE OF NAME

I, **SUDHEER CHALAVADI** (Old Name), S/o. **Venkateswara Rao,** Resident of Door No.5-269, Nuzvid Road, Mylavaram Village & Mandal, NTR District, A.P. I have changed my name to **CHALAVADI SUDHEER KUMAR** (New Name) S/o. **Venkateswara Rao**. Hereafter my name is known as **CHALAVADI SUDHEER KUMAR** (New Name) S/o. Venkateswara Rao.

కావలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో....
ఐ. ఏ. 36/24 :: ఓ ఎస్ 25/23

ఏదిరీలు
కోడూరు లక్ష్మీ రెడ్డి .... పిటిషనర్ /2 వ ప్రతివాది
వర్సెస్
1)మేడా భార్గవి .... రెస్పాండెంట్/వాది
2. మూలి వెంకట రమణా రెడ్డి
– రెస్పాండెంట్ / 1వ ప్రతివాది

To,
ఆర్.1) మూలి వెంకట రమణా రెడ్డి S/o రామిరెడ్డి, వించిపేట, విజయవాడ-1, కృష్ణాజిల్లా. అను వారికి, పై నెంబరు దావాలో వాదిదాఖలు చేసి ఉన్న దావా చెల్లదనియూ సదరు దావాను, శ్రీ కోర్టు వారు "రిజెక్ట్" చేయమని కోరి, పిటిషనర్ /2 వ ప్రతివాది పిటిషన్ దాఖలు చేసుకొని ఉన్నందున మీకు నోటీసు నిమిత్తం 22-11-2024 తేదికి వాయిదా వేసియున్నారు. కావున ఆ దినము ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై, మీకు గల అభ్యంతరములను తెలుపుకొనవలెను. లేనియెడల నీపరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.
వాయిదా తేది :22-11-2024.

ఇట్లు,
పువ్వాడ ప్రసాద్,
పిటిషనర్ /2వ ప్రతి వాది తరుపు న్యాయవాది,
కావలి. సెల్:9440334204

విధుల్లో నిర్లక్ష్యం వద్దు : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మీకోసం కార్యక్రమానికి అధికారులు సమయానికి రాకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవు అంటు జిల్లా కలక్టర్ డి కె బాలాజీ సోమవారం కలక్టరేట్ లో జరిగిన మీ కోసం కార్యక్రమంలో పలువురు అధికారులను ఉద్దేశించి వ్యాఖ్యాలు చేశారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ ,డిఆర్ఓ కె చంద్రశేఖర రావు,కె ఆర్ ఆర్ సి ఎస్డిసి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి లతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీ కోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 126 అర్జీలు వచ్చాయని జిల్లా అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలకు అత్యధిక ప్రాధాన్య తనిచ్చి నిర్ణీత కాలంలో పరిష్కరించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పిడి వెంకట్రావు, పౌరసరఫరాల డీఎం సజన,మత్స్యశాఖ జెడి చంద్రశేఖర్ డి టి డబ్ల్యు ఫణి ధూర్జటి, పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, రహదారులు భవనాల శాఖ ఈఈ లోకేష్, ఉద్యాన అధికారి జ్యోతి, ఏపీఎంఐపి పి.డి. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత :ఎస్పి

ప్రజల సమస్యలను పరిష్కరించడం పోలీస్ శాఖలో పని చేస్తున్న మన అందరి బాధ్యత అని ఎస్పీ పోలీసు అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూఎటువంటి అలసత్వం లేకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడం పోలీస్ శాఖ లో పని చేస్తున్న అందరి బాధ్యత అని ఎస్పీ పోలీసు అధికారులకు సూచించారు. ప్రజలు అందించిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి వారికి చట్ట పరిధిలో న్యాయం చేయడానికి జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. జిల్లా నలు మూలల నుండి మొత్తం 38 మంది తమ ఫిర్యాదులను మీ కోసంలో అందించినట్లు ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు.

ఆందోళన చేస్తున్న దృశ్యం

పరిహారం కోరుతూ వరద బాధితుల ధర్నా

ప్రజాశక్తి-ఉంగుటూరు : వరద బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం వెల్దిపాడు సచివాలయం వద్ద బాధితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ సెప్టెంబర్లో వచ్చిన వరదల్లో నీటమునిగిన ఇళ్లకు పరిహారం అందలేదని, నాటి నుండి అధికారుల చుట్టూ అనేక పర్యాయాలు తిరిగి మొరపెట్టుకున్నా నేటికీ పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి మాట్లాడుతూ గ్రామంలో 332 కర్షదారులు ఉండగా 292 మందికి పరిహారం అందిందని, ఇంకా 40 మంది పరిహారం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. అనంతరం వినతిపత్రాన్ని కార్యదర్శికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, గ్రామస్తులు శ్రీకాకోళపు వెంకటేశ్వరరావు,కంపటి విజయకుమారీ, వంగపండు సుమలత, బొకినాల నాగరాజు పాల్గొన్నారు.

విజిలెన్స్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం డి టూ నార్త్ సెక్షన్ పరిధిలో యస్.ఈ సత్యానందం విజిలెన్స్ ఇ.ఇ వాసు, మచిలీపట్నం ఈఈ జిబి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో 32 బృందాలు గా విడిపోయి 1927 సర్వీసులు తనిఖీ చేశారు. అదనంగా లోడ్ వాడుతున్న 176 సర్వీసులకు గాను 437000 రూపాయలు, అనుమతి లేకుండా వేరే కేటగిరి కి వాడుతున్న 6 సర్వీసులగాను లక్ష రూపాయల జరిమానా విధించారు. విద్యుత్ చౌర్యం చేయటం నేరమని, విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం టౌన్ డిఈఈ ఏం.శ్రీనివాసులు, డివిజన్ పరిధిలో ఉన్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు

ప్రజాశక్తి-పెద్దవల్లేరు : స్థానిక లయన్స్ క్లబ్ ఎదురు, పెంజెంద్ర రోడ్డులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ఇరు పక్కల ఉన్న పిచ్చి మొక్కలను క్లీన్ చేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ నిమ్మగడ్డ శశికళ, వైసిపి ప్రసాద్, చావలా గాంధీ, మూల్పూరి సుధాకర్, యెనిగళ్ల నాగేశ్వరరావు, పెంటపాటి విశ్వేశ్వరరావు, బొప్పన శివ ప్రసాద్ జంగం మోహనరావు పాల్గొన్నారు.

సముద్ర స్నానాలకు ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కార్తీక పౌర్ణమి సముద్ర పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్, బీచ్ ఏర్పాట్లపై ఓవరాల్ ఇన్చార్జి అధికారి గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ సోమవారం మంగినపూడి బీచ్ సందర్శించి బీచ్ వద్ద చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బీచ్ వద్ద, దత్తాశ్రమం వద్ద రెండు చోట్ల వైద్య శిబిరాలు, హెల్ప్ డెస్క్ లు, తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు జేసి సూచించారు. బీచ్ వద్ద అవసరమైన లైటింగ్, బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పుణ్యస్నానాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా మత్స్యశాఖ అవసరమైన పడవలు, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. సముద్ర ఆటుపోటులకు ఎవరు లోతుకు వెళ్లకుండా రోప్ లేదా బ్యారికేడింగ్ ఏర్పాటు చేసి, వీటిని దాటి వెళ్లకుండా ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అంబులెన్స్, అగ్నిమాపక శకటం సిద్ధంగా ఉంచాలన్నారు. బీచ్ వద్ద శానిటేషన్ వర్కర్స్ ఏర్పాటు చేసి పరిశుభ్రంగా ఉంచాలని, దుస్తులు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని, పిల్లలకు పాలు అందించేందుకు, ప్రసాదం అందించేందుకు కౌంటర్స్ ఏర్పాటు చేయాలని, పిల్లలు తప్పిపోకుండా టాగ్స్ వేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ తగినన్ని బస్సులు నడపాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో కే స్వాతి, డిపిఓ జే అరుణ, డీఎస్పీ ఎండి అబ్దుల్ సుభాని, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జె. గీతాబాయి, ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజులు, టూరిజం అధికారి రామ్ లక్ష్మణ్ ,ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, మత్స్యశాఖ జేడీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'ప్రజాపోరు' కరపత్రాలు పంపిణీ

గుడివాడలో...

ప్రజాశక్తి-ఉంగుటూరు : ప్రజా సమస్యల పరిష్కా రానికి ఈ నెల 14 న మండల, జిల్లా కేంద్రాల్లో నిర్వహించబోయే ధర్నా కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని కోరుతూ సిపిఎం ప్రచురించిన ప్రజాపోరు కరపత్రాలను సోమవారం మండలంలోని ముక్కపాడు, లంకపల్లి గ్రామాలలో సిపిఎం గ్రామ కమిటీల నాయకత్వంలో పంపిణీ చేశారు. పార్టీ మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు గ్రామ పార్టీ నాయకులు జయరాజు, సాంబశివరావు, రమేష్, సంజీవరావు, విష్ణు , భసవరావు, దాసు, వేణు తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన ప్రజా సమస్యల పరిష్కారానికి బాపులపాడు మండలం కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ సోమవారం బండారుగూడెంలో కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం నాయకుడు బల్లె లెనిన్, తదితరులు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ నిర్వహించారు.

ప్రజాశక్తి - గుడివాడ : ప్రజాపోరు యాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గుడివాడ ఎన్టీఆర్ కాలనీలో ప్రజా పోరు కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు పి రజని , ఎల్ సురేంద్ర, ఎ విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, మోహన్ పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న భూపతి రిషిత్ కు పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల రాయచోట్ల జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 17 కబడ్డీ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి తన సత్తా చాటడంతో నేషనల్ టీంకు ఎంపికయ్యారు. ఈనెల 16 నుండి మధ్యప్రదేశ్లో జరుగుతున్న జాతీయ పోటీలలో ఆ విద్యార్థి పాల్గొంటున్న సందర్భంగా విద్యార్థిని ప్రోత్సహించేందుకు శ్రీనివాస్ అభినందించి శాలువాతో సత్కరించి జాతీయ స్థాయి పోటీలకు వెళ్లేందుకు ఖర్చుల నిమిత్తం ఐదువేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో మరింత రాణించాలని గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ప్రముఖులు వ్యాయామ ఉపాధ్యాయులు బడే వెంకటేశ్వరరావు, సనక శ్రీకాంత్, మునగాల ఉదయ్, అమ్ముల భానుప్రకాష్ పాల్గొని విద్యార్థిని అభినందించారు

సాయం అందిస్తున్న విక్కుర్తి శ్రీనివాస్

వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-కంకిపాడు : స్థానిక కాల్వలో పడి మతిచెందిన పూలవ్యాపారి పిచ్చియ్య మృతదేహం సోమవారం లభ్యమైంది. కంకిపాడు లాకులు సమీపంలోనే పిచ్చియ్య మృతదేహం ను ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది గుర్తించారు. పిచ్చియ్య భౌతికకాయం కు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఒకరు మృతి

ప్రజాశక్తి-ఘంటసాల : కృష్ణానది కరకట్ట ప్రమాదలకు నిలయంగా మారింది. ఆదివారం అర్ధరాత్రి తరువాత జరిగిన రెండు వరుస ప్రమాదాలలో ఒకరు మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పావని నాశనం గ్రామ పరిధిలోని కేఈబి కెనాల్‌లోకి లారీ దూసుకు వెళ్ళింది. ఈ ప్రమాదంలో అవనిగడ్డ మండలం బందలాయి చెరువుకు చెందిన డ్రైవర్ గొరుముచ్చు దివాకర్ (54) అక్కడికక్కడే చనిపోయాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. లారీ శ్రీకాకుళం నుంచి అవనిగడ్డ వైపుకు వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. సంఘటనా ప్రాంతాన్ని ఘంటసాల ఎస్ఐ ప్రతాప్ రెడ్డి సందర్శించి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. అలాగే మరో ప్రమాదంలో అర్ధరాత్రి పాపవినాశనం ఆశ్రమం సమీపం లోని మలుపులో విజయవాడకు చెందిన సయ్యద్ కలీం, సయ్యద్ అలీ దాదా, షేక్ మెహబూబ్ కారులో చల్లపల్లి వచ్చి తిరిగి వెళుతుండగా ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో సయ్యద్ అలీదాదాకు తీవ్ర గాయాలై రెండు చేతులు విరిగాయి. సయ్యద్ కలీం తలకు గాయమైంది.

మృతుడు దివాకర్

విద్యుదాఘాతంతో భవన నిర్మాణ కార్మికుడి మృతి

వెంకట నరసయ్య (ఫైల్)

ప్రజాశక్తి- మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నంలోని వలంద పాలెంలో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ వద్ద తాపీ పనికి వెళ్లిన భవన నిర్మాణ కార్మికుడు సోమవారం ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మృతుడు గూడూరు మండలం కోకనారా యణపాలెం గ్రామానికి చెందిన తటవర్తి వెంకట నరసయ్యగా గుర్తించారు. ఘటన తెలసిన వెంటనే మచిలీపట్నం సిఐటియు నాయకులు ఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లి సంబంధిత నిర్మాణ యజమాని బిల్డర్‌తో మాట్లాడారు. కార్మికుని కుటుంబానికి ఐదు లక్షలు నష్టపరిహారం ఇస్తామని యాజమాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం సిఐటియు కార్యదర్శి సిహెచ్ జయరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు యుండి అక్బర్, బిల్డింగ్ వర్కర్స్ గూడూరు మండలం అధ్యక్షులు బాషా పాల్గొన్నారు,

దాడి కేసులో యువకులకు రిమాండ్

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు మండలం, యనమల కుదురు గ్రామంలో ఈనెల ఐదో తేదీన శివపార్వతి నగర్, రామలింగేశ్వర నగర్ పడమటకు చెందిన యువకులు గ్రూపులుగా ఏర్పడి ఒకరిపై ఒకరు దాడులు చేసుకోగా వారిని రిమాండ్‌కు తరలించినట్లు పెనమలూరు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఒక వర్గం వారికి 14 రోజులు రిమాండ్ విధిస్తూ అవనిగడ్డ జైలుకు పంపించామన్నారు. మరో వర్గానికి 14 రోజులు రిమాండ్ విధించి నెల్లూరు జైలు తరలించామన్నారు. ఇరువర్గాలలో కొందరు పరా రీలో ఉన్నారని, వారికోసం ప్రత్యేక బందాలు గాలిస్తున్నాయన్నారు.

సేవ్ గర్ల్ చైల్డ్ విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - విజయవాడ : అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని (అక్టోబర్ 11) పురస్కరించుకొని జిల్లా వైద్యఆరోగ్య, విద్యాశాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా బహుమతులు ప్రదానం చేశారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం, పిసిపిఎన్‌డిటి చట్టం అమల్లో భాగంగా సేవ్ గర్ల్ చైల్డ్‌పై వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఇన్చార్జి కలెక్టర్ నిధి మీనా అధికారులతో కలిసి ప్రశంసాపత్రాలు, మెడల్స్, బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమం అనంతరం సిడి - ఎన్‌సిడి, కేన్సర్ స్క్రీనింగ్ సర్వే 3.0లో భాగంగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ ఎం.లక్ష్మీ నరసింహం, డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఎం.సుహాసిని, ఐసిడిఎస్ పీడీ జి.ఉమాదేవి, డిఎల్‌టిఒ డాక్టర్ ఉషారాణి, డిసిహెచ్‌ఎస్ డా.బిసికె నాయక్, ఎన్‌సిడి-సిడిపిఒ డాక్టర్ మాధవి నాయుడు, ఎన్‌హెచ్‌ఎం డిపిఎంఒ డాక్టర్ నవీన్‌తో పాటు వైద్య ఆరోగ్యం, విద్య, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెలంపల్లి

ఐదు నెలలుగా ఏ అభివృద్ధీ జరగలేదు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలో ఐదు నెలల నుంచి ఒక్క అభివృద్ధి పని జరగలేదని వైసిపి పశ్చిమ ఇన్చార్జి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. పశ్చిమ నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. వెలంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ఐదు నెలల నుంచి ఒక్క అభివృద్ధి పని జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం పశ్చిమ నియోజకవర్గానికి ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. తాము అభివృద్ధి చేసిన స్టేడియంలో పూర్తిగా నాశనం చేశారని, వాకింగ్ ట్రాక్ లేకుండా చేయటం దారుణమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళగానే స్టేడియానికి నిధులు మంజూరు చేశారని, పశ్చిమ నియోజకవర్గ స్టేడియాన్ని కొందరు దుర్వినియోగం చేశారని మండి పడ్డారు. పశ్చిమ నియోజకవర్గం సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి విఫలమయ్యారని తెలిపారు. వారానికి ఒకరోజు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనా చౌదరి విజిట్ చేస్తారని, కానూరు వెళ్లి ప్రజలు సమస్యలు విన్నవించుకోవాలని విమర్శించారు. ఈ సమావేశం లో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి , 55వ డివిజన్ కార్పొరేటర్ శిరంశెట్టి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

భూములను రీ సర్వే చేయండి

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలోని గూడెం మాధవరం గ్రామంలో రీ సర్వే పై సోమవారం అధికారులు గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో భాగంగా 2023వ సంవత్సరం చేసిన రీ సర్వేలో గ్రామస్తుల భూములకు సంబంధించినవి తప్పులుగా రీ సర్వే చేసి ఉన్నారు. ఈ రీ సర్వే వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని సర్వే తప్పులు తడకగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఫీల్డ్‌కు వెళ్ల కుండా పంచాయతీ కార్యాలయంలో కూర్చొని వారి ఇష్టారాజ్యంగా కొలతలు వేసారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకొని మరల రీ సర్వే చేస్తేనే రైతులు సంతకాలు పెడతామ ని లేని పక్షంలో గతంలో ఉన్న సర్వే ప్రకారం తమకు పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్క ఎకరానికి నాలుగు సెంట్లు నుండి పది సెంట్లు వరకు తేడా వచ్చిందని ఉన్న దాని కన్నా ఎక్కువ ఎలా వస్తుందని వేరొకరికి ఎలా తగ్గుతుందని అధికారులను గ్రామస్తులు నిలదీశారు. అధికారులు స్పందించి మరల సక్రమంగా రీ సర్వే చేసి పాస్ పుస్తకాలను అందజేయాలని గ్రామం లోని రైతులు సంతకాలు చేసి అర్జీని అధికారులకు అందజేశారు.

పాలస్తీనా సంఘీభావ సభను జయప్రదం చేయండి

- ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు, తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : ఈ నెల 16న కడపలో జరుగుతున్న పాలస్తీనా సంఘీభావ సభను జయప్రదం చేయాలని ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. సభకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం విజయవాడలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. పదమూడు నెలలుగా రాకెట్లు దూసుకెళ్తున్నాయని, బాంబులు భవనాలను పేల్చేస్తున్నాయని, యుద్ధానికి హృదయం ఉండదని, ఆయుధాలకు జాలి ఉండదని అన్నారు. ఈ నేపథ్యంలో కడప సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో పాలస్తీనా సంఘీభావ సభ నిర్వహిస్తున్నామన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 7న హమాస్ సంస్థ ఇజ్రాయిల్‌పై దాడి చేసి 1,200 మంది సాధారణ పౌరుల్ని బలి తీసుకుందని, మరో 250 మందిని బందీలుగా పట్టుకుందని గుర్తు చేసుకున్నారు. దానికి ప్రతీకారంగా ఇజ్రాయిల్ ప్రభుత్వం హమాస్ సంస్థ సభ్యుల్ని, నాయకుల్ని హతమార్చిందన్నారు. కానీ అంతటితో ఆగకుండా పాలస్తీనా గాజా సాధారణ పౌరులపై దారుణ మారణకాండ కొనసాగిస్తూనే ఉందన్నారు. కామనురు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఇజ్రాయిల్ పాలస్తీనా సమస్యను రెండు మతాల మధ్య ఉన్న సమస్యగా చూడకూడదని, ఈ క్లిష్టమైన సమస్య లోతుపాతుల్ని, సామ్రాజ్యవాదుల కుట్రల్ని వివరంగా తెలుసుకుందాం రండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాజర్ మూర్తి,వెంకటరమణ, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవదత్‌కు సన్మానం

దేవదత్‌ను సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి - తిరువూరు : ఆంధ్రప్రదేశ్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్‌గా నియమితులైన శావల దేవదత్‌ను టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. టిడిపి మండల అధ్యక్షులు వెదురు వెంకటనర్సిరెడ్డి, మాజీ ఎంపిపి గద్దె వెంకటేశ్వరరావు, నాయకులు మర్సకట్ల కుమార్, బలుమూరు నాగపద్మ, గద్దె అనిల్, టీ పుష్పరాజు, తదిత రులు తిరువూరులోని టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో దత్తును సోమవారం కలిసి శు భాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.

కార్మికులకు అవగాహన

విజయవాడ : నవజీవన్ బాల భవన్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రైల్వేస్టేషన్‌లో గల క్లీనింగ్ వర్కర్స్‌కి అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సోంబాబు, ఇన్‌చార్జి ప్రవీణ్ మాట్లాడారు. నవజీవన్ బాల భవన్ సంస్థ 35 సంవత్సరాల నుండి విజయవాడలో పిల్లలు గురించి పని చేస్తుందన్నారు. ఈ సంస్థ విజయవాడ సిటీలో పనిచేయడం వల్ల వీధుల్లో తిరుగుతున్న పిల్లల సంఖ్య తగ్గిందన్నారు. అనంతరం ప్రోగ్రాం మేనేజర్ అయినా ఎమ్‌డి.వసంత మాట్లాడుతూ స్కూల్‌కి వెళ్లకుండా ఫోన్‌కు అలవాటు పడిన పిల్లలకు కౌన్సెలింగ్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ క్లీనింగ్ వర్కర్స్ పాల్గొన్నారు.

క్లీనింగ్ వర్కర్స్‌కు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ముఠా కార్మికులకు కూలి పెంచాలి : సిఐటియు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రైతు బజార్ ముఠా కార్మికులకు కూలి రేట్లు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నందిగామ రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రవి కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ నందిగామ రైతు బజార్లో గత 15 సంవత్సరాల నుండి హమాలీ/ముఠా కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. తమకు గత 5 సంవత్సరాల క్రితం నిర్ణయించిన కూలి రేట్లే ఇప్పటికీ అమలవుతున్నాయని, ఈ కాలంలో అన్ని నిత్యావసరాల ధరలు, ఇంటి అద్దెలు, కరెంట్ బిల్లులు, విద్య, వైద్యం ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. పెరిగిన ధరలు - ప్రస్తుతం ఇస్తున్న కూలి రేట్లతో పోల్చితే జీవనం గడపటం కష్టతరంగా మారిందన్నారు. ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతూ అప్పులపాలవుతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో కూలి రేట్లు పెంచాలని విజ్ఞప్తి చేశారు. కూరగాయల బస్తా 1కి రూ.15లు ఇవ్వాలని, ప్రతి సంవత్సరం జనవరిలో ఐదు రూపాయలు చొప్పున కూలి రేటు పెంచాలని డిమాండ్ చేశారు. నందిగామ రైతు బజార్ ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నందిగామ కమిటీ సభ్యులు ముఠా వర్కర్స్ షేక్ రఫీ, గుడిసె దేవరాజు, దామాల ముక్కంటి, యాదవుల మరియన్న, సాయి గోపి తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ అధికారికి, వినతిపత్రం అందజేస్తున్న హమాలీలు

బడ్జెట్లో కాపులకు న్యాయం చేయాలి : ఆకుల

ప్రజాశక్తి - భవానీపురం :

రాష్ట్ర బడ్జెట్లో కాపు సామాజిక వర్గ అభివృద్ధికి తగిన విధంగా నిధులు కేటాయించాలని రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ప్రముఖ కాపు నాయకులు, సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర బడ్జెట్లో కాపుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించకపోవడంతో పాటు కాపు యువత విదేశీ విద్య దీవెన వంటి పథకాలను గురించి ప్రస్తావించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. కాపు కార్పొరేషన్‌కు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం అవసరమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాపు సామాజిక వర్గం మొత్తంగా ఎన్డీఏ కూటమి వైపు మొగ్గుచూపి ఓట్లు వేయడంతోనే రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిందని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభాగా ఉన్న కాపు సామాజిక వర్గానికి ఆర్థికంగా చేయూతనిచ్చేలా తుది బడ్జెట్లో తగిన రీతిలో నిధులను కేటాయించాలని ఆయన పేర్కొన్నారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో స్థానిక విజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థిని రెడ్డి తనూజా దేవి మండలం ప్రథమస్థానం సాధించింది. సత్యసాయి మందిరంలో అఖండ భజన ముగింపు కార్యక్రమం ఆదివారం రాత్రి ముగిసింది. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు - 2024 జిల్లా తిరువూరు సమితి పరిధిలోని విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. మండల ప్రథమస్థానం సాధించిన తనూజా దేవిని సత్యసాయి భజన మండలి సభ్యులు దామెర ప్రభాకర్‌రావు, విజ్ఞాన్ హైస్కూల్ కరెస్పాండెంట్ ఎం.మధు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

మరమ్మతులు ప్రారంభిస్తున్న సత్యబాబు

కొండ ప్రాంతంలో మరమ్మతులు

ప్రజాశక్తి - వన్ టౌన్ : 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో పాడైపోయిన కాలువలు మెట్లు రోడ్లు మరమ్మతులు 50వ డివిజన్ కార్పొరేటర్ బి.సత్యబాబు సోమవారం ప్రారంభించారు. జోడు బొమ్మల కొండ ప్రాంతం నుండి వాటర్ ట్యాంక్ కొండ ప్రాంతం వరకు ఈ రిపేరు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రిటైనింగ్ వాల్ పనులు, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు రిటైనింగ్ వాల్ మంజూరు కావలసిన పనులు త్వరగా జరిగేలా కమిషనర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రూ.5లక్షల అంచనాతో ఈ పనులు చేస్తున్నట్లు తెలిపారు. విఎంసి డి.కరుణాకర్, ఎఇ శ్రీనివాస్, కాంట్రాక్టర్ మహేష్, స్థానిక సిపిఎం నాయకులు బి.రాజు, కె.లక్ష్మణరావు, సిహెచ్.దుర్గారావు, స్థానిక పెద్దలు రమణ, ఎం.లక్ష్మి. కె.నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా యాత్రికులకు అన్నదానం నిర్వహించారు. కట్టమూరు వాస్తవ్యులు కంచేటి హనుమంత రావు, చిన్నపిచ్చయ్య మూడు రోజులు అన్నదానము ప్రారంభించారు. దేవాలయంలో నిత్యము నిర్వహించే అన్నదానానికి జగ్గయ్యపేట వాస్తవ్యులు అడపా గిరిజా రమణి రూ.1 లక్ష, కందల నరహరి దేశిక చారి లక్ష్మీ, హైదరాబాదు వారు రూ.5,116లు, పాటిబండ్ల శ్రీనివాస్-మాధవి, విజయవాడ వాస్తవ్యులు రూ.6,150లు విరాళంగా సమర్పించారని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త, డాక్టర్ వి.ఎల్..ఇందిరాదత్తు, కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - భవానీపురం : 41వ డివిజన్ లో స్థానిక మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భవానిపురం పిఆర్‌కె బిల్డింగ్ సెంటర్లో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 41,42 దివిజన్లు క్లస్టర్ ఇంచార్జి యేదుపాటి రామయ్య, బూత్ ఇంచార్జి, మైనంపాటి శ్రీకాంత్, గంగవరపు ప్రభాకర్, మువ్వ విజయ శ్రీ,, యనమల కాళిదాసు , శ్యామ్, చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో వసతి గృహం

- కవుతరంలో పెచ్చులూడి కారుతున్న భవనం
- ఎప్పుడు కూలుతుందోనని భయంగుప్పిట్లో విద్యార్థులు
- కేవలం 17 మంది మాత్రమే వసతి
- పట్టించుకోని అధికారులు

శిథిలావస్థకు చేరిన భవనం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : అది పేరుకే సంక్షేమ హాస్టల్. అందులో ఎలాంటి వసతులు లేవు. పేద కుటుంబాల వారు తమపిల్లలను చదివించుకునేందుకు ప్రభుత్వ వసతి గహాలను ఆశ్రయిస్తున్నారు కానీ ఆ హాస్టల్లో వసతులు పూర్తిగా మగ్యమైపోతున్నాయి. మండలంలోని కవుతరం బాలుర సాంఘీక సంక్షేమ వసతి గహంలో ఏ మాత్రం వసతలు లేకుండా పోయాయి. ఎప్పుడో దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ భవనం కూలేందుకు సిద్ధంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ భవనంలో పెచ్చులూడిన శ్లాబు, చినుకు పడిందంటే విద్యార్థులు తల దాచుకునేందుకు అవకాశం లేకుండా హాస్టల్ అంతా కారిపోతున్నా అధికారులకు పట్టడం లేదు. హాస్టల్ ఎప్పుడు కూలి పెచ్చులు ఎక్కడ మీద పడతాయో తెలియక విద్యార్థులకు ఆ హాస్టల్లో ఉండేందుకు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ఉంటున్నారు. 37 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ శిథిలమైన భవనంలో ఉండలేక కేవలం 17 మంది విద్యార్థులే వసతి పొందుతున్నట్లుగా ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. తాగునీటి వసతి కూడా ఈ హాస్టల్లో లేకుండా పోయింది. ట్యాప్లు అంతంత మాత్రంగానే పని చేస్తున్నాయి. టాయిలెట్స్కు విద్యార్థులు వెళ్లేందుకు ఎలాంటి సౌకర్యం లేదు. విద్యార్థులకు రాత్రిపూట దోమల బెడద తప్పటం లేదు. ఈ బాధలు పడలేక కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు ఆ భవనంలో ఉంచేందుకు ఇష్ట పడక తమ పిల్లలను ఇళ్లకు తీసుకెళ్లి చదివించుకుంటున్నారు. ప్రభుత్వం పట్టించుకోక పోవటంతో ఇక్కడ పని చేసే సిబ్బంది కూడా సరైన మెనూ పాటించక పిల్లలు ఇళ్ల ముఖం పట్టేటట్లు నిబంధనలను గాలికి వదిలేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తమ హాస్టల్ భవనానికి మరమ్మతులు చేస్తామని ఎంతోమంది కాంట్రాక్టర్లు వచ్చి వెళ్తున్నారే గాని... ఎవరూ పనులు చేయ టం లేదని హాస్టల్ వార్డెన్ కొండపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు.

పెచ్చులూడి ఊసలు బయటపడిన దృశ్యం

పాడైన మంచినీటి పైపులు,

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులుగా నరేంద్ర, ఎ.వి వరలక్ష్మి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండలానికి చెందిన లంకా నరేంద్ర, ఎ. వి వరలక్ష్మి ఎన్నికయ్యారు. గత రెండు రోజులుగా గన్నవరంలో నిర్వహించిన యుటిఎఫ్ స్వర్ణోత్సవాలలో భాగంగా 2024-25 సంవత్సరానికి గాను జిల్లా నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా కార్యదర్శులుగా జడ్పీహెచ్ హై స్కూల్ విన్నకోట లో పనిచేస్తున్న లంకా నరేంద్ర, ఎంపీపీఎస్ గుడ్లవలేరు 2 లో పనిచేస్తున్న ఎ.వి వరలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి, విద్యార్థుల చదువుల పట్ల మరియు సామాజిక సేవకు అంకితం కావాలని కోరారు. నూతనంగా ఎన్నికైన వరలక్ష్మిని, నరేంద్రను మండల యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు తెలిపారు.

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

104 సేవలను ప్రభుత్వమే నిర్వహించాలని వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహించి ప్రజాధనాన్ని కాపాడాలని104 ఎంఎంయు ఉద్యోగుల సంఘం కష్ణా జిల్లా కమిటి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ డి కె బాలాజికి 104 కష్ణాజిల్లా అధ్యకుడు అర్జ.మురళీకష్ణ, సంఘ గౌరవ అధ్యక్షులు బూర. సుబ్రమణ్యం ఇతర సిబ్బంది కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ తమకి బకాయి ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెండింగ్ లో ఉండటం వల్ల కుటుంబాలను పోషించటం చాలా కష్టం అవుతుందన్నారు. అలాగే ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డుకు ఎలీషా ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్లో సీనియర్ మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకులైన వి. ఎలీషా దేవసహాయంను రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డుకి రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. జాతీయ విద్యా దినోత్సవం 2024ను పురస్కరించుకొని ఈ అవార్డుని ప్రదానం చేస్తారు. గన్నవరం ప్రాంతానికి చెందిన ఎలీషా 2001లో ఏపీపీఎస్సీ ద్వారా ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్గా ఎంపికయ్యి గురుకుల పాలిటెక్నిక్ రాజమండ్రిలో అధ్యాపక వృత్తిని ప్రారంభించారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్, చండీగర్ నందు మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ ని పూర్తి చేశారు, అలాగే యూనివర్సిటీ తృతీయ స్థానంలో నిలిచారు. గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటులో ఈయన ఎంతో కృషి చేశారు. రాష్ట్ర అవార్డుకి ఎన్నికైనందుకు పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

మూడో రోజుకు దీక్షలు

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మెయిన్ కాలువ పరిధిలో దాళ్వాపంటకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వాలని కోరుతూ బంటుమిల్లి సెంటర్లో రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాహారదీక్షలు సోమవారంతో మూడవ రోజుకు చేరాయి. ఈ రిలే దీక్షల్లో ప్రముఖ న్యాయవాది యాళ్ళ శ్యామ్‌బాబు శిబిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా రైతు సంఘ కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు లంకదాసుల అజయ్ ఘోష్, మలిశెట్టి శివరాం ప్రసాద్, వెంట్రపాటి సురేష్, రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధనరావు, సుజ్ఞానం మహేష్,యడ్లపల్లి పెద్దిరాజులు తదితరులు పాల్గొన్నారు.

14న రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం దావాజిగూడెం గ్రామంలోని ఎన్‌టిటిఎఫ్ కళాశాలలో ఈ నెల 14వ తేదీ లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు దండమూడి శ్రీనివాసరావు తెలిపారు. విజయవాడకు చెందిన లయన్స్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఈ క్యాంప్ నిర్వహించనున్నట్లు చెప్పారు. రక్తదానం చేసేందుకు ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయం

సాయం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : అగ్ని ప్రమాదంలో నష్టపోయిన నిరుపేద కుటుంబం పట్ల దాతత్వం చాటుకుని ఆర్థిక సాయం అందించడం అభినందనీయమని చల్లపల్లి సిఐ ఈశ్వరరావు అన్నారు. ఘంటసాల మండల పరిధిలోని ఘంటసాలపాలెం మాలపల్లికి చెందిన ఉప్పులేటి సుదర్శన్ - లావణ్య దంపతుల గహం ఇటీవల అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. సుదర్శన్ దంపతుల రెండవ కుమారుడు ఉప్పులేటి కార్తీక్ చల్లపల్లిలోని విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు, కళాశాల అధ్యాపక బందం సేకరించిన రూ.79,000 నగదును సిఐ ఈశ్వర్ రావు సోమవారం ఉదయం కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థి కుటుంబ సభ్యులకు అందజేశారు.

సేవా గుణం చాటుకున్న కళాశాల కరస్పాండెంట్

నిరుపేద విద్యార్థికి చెందిన గృహం దగ్ధం కావడంతో ఆర్థిక ఇబ్బందులను గమనించిన కళాశాల కరస్పాండెంట్ దుట్టా శివరామ ప్రసాద్ చలించారు. రెండవ సంవత్సరానికి సంబంధించిన కళాశాల ఫీజు, పరీక్ష ఫీజు రూ.17600 మాఫీ చేశారు. అదేవిధంగా రూ. 3400 నగదు అందజేశారు. కళాశాల తరఫున కరస్పాండెంట్, విద్యార్థులు, అధ్యాయకపక బందం మొత్తం లక్ష రూపాయల వరకు ఆ కుటుంబానికి లబ్ధి చేకూర్చడం పట్ల సిఐ ఈశ్వరరావు, అడపా రాంబాబు వారందరినీ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా రైస్ బ్యాగ్, చీరలు, నిత్యావసర సరుకులు కూడా అందజేశారు.

నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ విధి నిర్వహణలో అనారోగ్యం కారణాలతో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు జిల్లా కలక్టర్ డి కె బాలాజీ కలక్టర్ ఛాంబర్‌లో సోమవారం కారుణ్య నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ నియామక ఉత్తర్వులు అందుకున్న కె. రమ్యకు జిల్లా పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా, సిహెచ్ నవ్య కు గన్నవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పోస్టింగ్ ఇచ్చారు. జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ జె.అరుణ పాల్గొన్నారు.

సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ఈశ్వర రావు, చల్లపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి . సుబ్రమణ్యం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలల్లో విద్యార్థులకు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే అనార్థాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు, వారి వ్యవహారశైలిని గుర్తించడం, స్వీయ రక్షణ గురించి వివరించారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. మాదక ద్రవ్యాల ఉపయోగం వల్ల కలిగే శారీరక, మానసిక సమస్యలను వివరించి, విద్యార్థులకు ఎలాంటి అనారోగ్యకర ద్రవ్యాల వాడకానికి పాల్పడకూడదని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. రమాదేవి పి ఈ టి వై విజయలక్ష్మి. సచివాలయం కానిస్టేబుల్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

సిబ్బందిని వివరాలు అడుగుతున్న మాధురి

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం, చింతలపాడులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ అధికారిణి (ఆర్డీఓ) కె.మాధురి సోమవారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రోజు రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఓపెన్ చేసి ఉంచాలని, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఆర్డీవో కొనుగోలు కేంద్రం అధికారులను ఆదేశించారు. దళారుల వద్ద మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకుని మద్దతు ధర పొందాలని ఆర్డీవో రైతులకు విజ్ఞప్తి చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ఎటువంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ ఎం.వెంకటేశ్వరరావు, వీఆర్వో, సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్వెర్టర్, బ్యాటరీలు వితరణ

ప్రజాశక్తి - చందర్లపాడు : మండల కేంద్రమైన చందర్ల పాడులోని మండల విద్యాశాఖ కార్యాల యానికి మునగాల పల్లి ప్రాథ మిక పాఠ శాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యా యులుగా పని చేస్తున్న మోరుగు మాల హనుమాన్ రాజు 11 మంది దేశ నాయకుల పటాలను వితరణగా అందించారు. మునగాలపల్లిలో ఉన్న సెంట్ లూసీ ఉన్నత పాఠశాల యాజమాన్యం వారు మండల విద్యాశాఖ కార్యాలయానికి ఇన్వర్టర్, బ్యాటరీలను వితరణగా అందజేశారు. కరెంటు సమయంలో కార్యాలయంలో పనులు నిరంతరాయంగా

జరిగేందుకు అవకాశం కలిగిందని మండల విద్యాశాఖ అధికారి జి.శ్యాంబాబు అన్నారు. మోరుగుమాల హనుమాన్ రాజుని, సిస్టర్ అజి ప్రిన్సిపల్ సిస్టర్ సువర్చలను వారందించిన దేశ నాయకులు పటాలు, ఇన్వర్టర్, బ్యాటరీలకు సంబంధించి వారిని ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభుత్వ సలహాదారు ఎంపికపై హర్షం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : పాఠశాల పిల్లలలో నైతిక విలువలు పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావును నియమించడం సంతోషించదగినదని రాష్ట్ర డెమోక్రటిక్ పిఆర్‌టియు అసోసియేట్ అధ్యక్షుడు ముక్కా సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలో యూనియన్ ప్రచారం నిర్వహించిన తర్వాత మండల శాఖ బాధ్యులు సమావేశమయ్యారు. గతంలో తెలుగు సోషల్ వంటి అంశాల్లో పౌరాణిక చారిత్రక అంశాలకు ప్రాధాన్యత ఉండేదని, నైతిక విలువలు బోధించేవారని ఆయన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి ప్రభాకర్ మాట్లాడుతూ పిల్లల్లో నైతిక సామాజిక విలువలు పెంపొందించడం ముఖ్యమైన విషయాలు గుర్తు చేశారు. ఆయన ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బాణావతి రామ్మూర్తి నాయక్ కె.నరేష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

రఘురాంను కలిసిన దేవదత్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎపి స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్‌గా నియమించిన శావల దేవదత్ సోమవారం సాయంత్రం జగ్గయ్యపేటలో టిడిపి జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురామ్ దేవదత్‌ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నియోజకవర్గం పార్టీ ఇన్చార్జిగా రెండు సంవత్సరాల కాలం తిరువూరులో టిడిపి బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి రామారావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పోరాటం : డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట సిపిఎం 8వ మండల మహాసభ స్థానిక సుందరయ్య భవనంలో సోమవారం మేకల జ్ఞానరత్నం, బుర్రి మేరీ కుమారి అధ్యక్షతన నిర్వహించారు. మరసకట్ల ప్రభాకర్ రావు నగర్ కామ్రేడ్ భూబత్తుల ధర్మయ్య ప్రాంగణంలో సభ నిర్వహించారు. ముందుగా సిపిఎం జెండా ఆవిష్కరించారు. ఈ మహాసభకు సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ హాజరయ్యారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడే పార్టీ సిపిఎం అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం దేశవ్యాప్త పోరాటాలు నిర్వహిస్తుందని కేంద్ర ప్రభుత్వం పోరాటాలపై అనేక నిర్బంధాలు విధిస్తుందని అన్నారు. రానున్న కాలంలో ప్రజల పక్షాన ప్రధానంగా అధిక ధరలు విద్యుత్ ఛార్జీలు పెట్రోల్ ఛార్జీలు గ్యాస్ వంటి ధరలపై సిపిఎం దేశ వ్యాప్త పోరాటాలకు పిలుపునిచ్చిందని, ప్రజలు కదిలి రావాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ తిరువూరు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

నియోజవర్గంలో ప్రజల పక్షాన సిపిఎం పోరాడుతుందని సిపిఎంను ఆదరించి అందరు ప్రజాపోరాటాల్లో పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ మహాసభలో సిపిఎం మండల కమిటీ సభ్యులు విస్సంపల్లి నాగరాజు కరెడ్ల ధనలక్ష్మి గద్దల రామకృష్ణ పులిబళ్ల ఏడుకొండలు, వినుకొండ రంగారాణి, మోరంపూడి రామారావు, సిపిఎం శాఖ కార్యదర్శి కోలేటి రమేష్ గద్దల రాము, గెద్దల లాలయ్య, చాట్ల లక్ష్మి సత్యవతి పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల నుండి జుజ్జూరు వెల్లే ప్రధాన రహదారికి సోమవారం తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. స్తానిక నెహ్రూ సెంటర్ నుండి భావనా థియేటర్ వరకు రోడ్డు గుటలు పడి పూర్తిగా ధ్వంసమైంది. గడచిన 5 ఏళ్లుగా ఈ రోడ్డు ధ్వంసమై రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు రోడ్డు తాత్కాలిక మరమ్మతు పనులకు ముందుకు వచ్చాడు. సోమవారం జెసిబితో గుంటలను పూడ్చే పనులు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. వర్షాకాలం తర్వాత పనూలు చేపట్టనున్నారు. ఈ లోగా ప్రజల ఇబ్బందులు దృష్టిలో

రోడ్డుకు మలమ్మత్తు పనూలూ ప్రారంభిస్తున్న కోగంటి బాబు

ఉంచుకొని రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తా ఓంకార్, వేమా వెంకట్రావు, దాసరి రాము. బుల్లిబాబు, కృష్ణ పాల్గొన్నారు.

బైక్‌ల దొంగ అరెస్ట్

సుమారు రూ.10 లక్షల విలువైన 20 బైకులు స్వాధీనం

ప్రజాశక్తి - విజయవాడ : బైక్‌లు దొంగతనం చేస్తున్న వ్యక్తి నుంచి సుమారు 10 లక్షల విలువైన 20 మోటార్ బైక్‌లకు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన బైక్ దొంగతనాల ప్రాంతాలను పరిశీలించి అక్కడ అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా ఉంచారు. ఇందులో భాగంగా ఆదివారం నల్లగేటు సమీపంలో వాహన తనిఖీ చేస్తున్న సమయంలో పారిపోయేందుకు ప్రయత్నించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించారు. ఈ నేపథ్యంలో గతంలో దొంగతనం చేసిన 19 బైక్‌లను సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, రాయలం గ్రామానికి చెందిన నంద్యాల రామకృష్ణరాజుగా పోలీసులు గుర్తించారు. నిందితుడు గతంలో కాంట్రాక్ట్ సిసి రోడ్లు పనులు చేస్తూ ఉండేవాడు. చెడు వ్యసనాలకు అలవాటు పడి తన వద్ద ఉన్న మూడు సొంత బైకులను తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులతో

వివరాలు తెలుపుతున్న పోలీసులు

జల్సాలు చేశాడు. డబ్బు చాలకపోవడంతో బైక్‌లు దొంగతనాలు మొదలుపెట్టారు. కృష్ణలంక, సూర్యారావు పేట, సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ల పరిధిలో బైక్ దొంగతనాలు చేశాడు. ఒక్కసారిగా అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయని బైక్‌లు దాచిపెట్టాడు. పోలీసుల తనిఖీల్లో పట్టుబడటంతో బైక్‌లు, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ ఎ.సూర్యనారాయణ, క్రైమ్ హెడ్ కానిస్టేబుల్స్ జి.సాంబయ్య, జి.ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్ కె.బాబురావును పోలీస్ కమిషనర్, పోలీస్ అధికారులు అభినంధించారు.

పత్తి కొనాలని రైతుల నిరసన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద తక్షణమే పత్తి కొనుగోలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు సోమవారం నిరసన తెలిపారు. నందిగామ మార్కెట్ యార్డులో సిసిఐ ద్వారా వెంటనే పత్తి కొనుగోళ్లు ప్రారంభించి కొనుగోలు చేయడం లేదని రైతు సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సిసిఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు జరపాలని ఎఎంసి కార్యదర్శి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ పత్తి రైతులు రాష్ట్రవ్యాప్తంగా తీవ్రంగా నష్టపోయారన్నారు. బయట వ్యాపారస్తులు క్వింటాకు 5 వేలకు మించి ధర ఇవ్వటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలే చీడపీడలతో దిగుబడి లేక ఇబ్బంది పడుతుంటే వచ్చిన కొద్దిపాటి పత్తికి కూడా ధర లేక రైతులు నష్టపోతున్నారన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో పత్తికి క్వింటాకు రూ.12వేలు పలుకుతుంటే మనదేశంలో క్వింటా మద్దతు ధర రూ.7,510 నిర్ణయించడం శోచనీయం అన్నారు. కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన నందిగామ శాసనసభ్యురాలు మార్కెటింగ్ యార్డులో ఆర్భాటంగా ప్రారంభించిన సిసిఐ కొనుగోలు కేంద్రం పనిచేయకపోవడం

నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

శోచనీయమన్నారు. సిసిఐ గుమస్తాలు గ్రామాల్లో తిరిగి రైతులను పత్తి అమ్ముకోవాలంటే గుంటూరు పత్తి మిల్లుకు తీసుకురమ్మంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల రైతులకు ట్రాన్స్‌పోర్ట్ రూపంలో అదనపు భారం పడుతుందని, నందిగామ మార్కెట్ ద్వారానే సిసిఐ పత్తి కొనుగోలు వెంటనే జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాయుడి వెంకటేశ్వరరావు, తుమ్మల నాగేశ్వరరావు, కొండ, లక్కి శెట్టి కృష్ణ, కౌలు రైతుల సంఘం నాయకులు గుమ్మల్ల ఏడుకొండలు, సిఐటియు నాయకులు కె.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని పెద్ద రామాలయంలో ఆదివారం రాత్రి జగ్గయ్యపేట మండలం నూతన ఆర్యవైశ్య సంఘం ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమలో జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు, కార్యదర్శి నాళ్ళ సత్యం బాబు, ట్రజర్ కొత్త మాసు రామారావు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం.లక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, తుమ్మేపల్లి చిన్న తదితరుల సమక్షంలో నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. జగ్గయ్య పేట మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా బండారు రవికుమార్, సెక్రటరీగా పబ్బిశెట్టి ఎంఎస్ఆర్ బాబ్జిని, ట్రెజరర్‌గా కంబంపాటి మోహనరావును ఎన్నుకున్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదనే ఆకాంక్షతో కొండపల్లి పట్టణానికి చెందిన యువకులు ప్రధాన కూడళ్లలో 300 మంది పేదలకు సోమవారం అన్నదానం చేశారు. తమ సంపాదనలో కొంత పేదల కోసం కేటాయించి ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఏదోఒక విధంగా పేదలకు సహాయం చేయాలని కోరారు. ప్రత్యేక వాహనం ద్వారా పేదలకు ఆహారం, తాగునీరు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎం.డి.అష్రఫ్ అలీ, ఎస్.కె.అహ్మద్, రవి, కరణం సుధీర్, ఎస్.కె.ఇబ్రహీం షరీఫ్, ఎస్.డి.ఖాజా తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సిఫార్సు లేఖ ద్వారా రంగాపురం గ్రామానికి చెందిన కన్యాల సుబ్బారావుకు సిఎం సహాయ నిధి చెక్కును టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ జానాలపాటి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు తిరుమలగిరిలో బహిరంగ వేలం పాట

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి సంబంధించిన వివిధ లైసెన్స్ హక్కులకు మంగళవారం ఉదయం 10:30 గంటలకు టెండర్ కం.బహిరంగ వేలం నిర్వహించబడుతుందని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వ హణాధికారి ఎంకెటిఎన్‌వి.ప్రసాద్ తెలిపారు.

విద్యార్థి అదృశ్యం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులోని బిఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి కనిపించడం లేదని ప్రిన్సిపల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వత్సవాయి మండలం, మాచినేని పాలెంకు చెందిన పాపగంటి రాజశేఖర్ పాఠశాలలో 8వ తరగతి చదువుతూ సోమవారం ఉదయం పాఠశాల గోడదూకి పారిపోయినట్లు చెప్పారు. అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళి

బందరులో నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎస్‌పి, అధికారులు

ఉయ్యూరులో...

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆలోచనలు, ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్బోధించారు. ంంంంజిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో భారతరత్న జనాబ్ మౌలాన అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ జాతీయత, సమగ్రతలను పెంపొందించే విధంగా ఆజాద్ గొప్ప ఆలోచనలు, దూరదష్టి గల మహోన్నత వ్యక్తి అని, ఆయన దేశానికి చేసిన సేవలు ముఖ్యంగా విద్యా రంగానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. దేశ అభివద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఐఐటి వంటి జాతీయ ఉన్నత విద్యా సంస్థలు దేశంలో ఏర్పాటుకు ఆనాటి మౌలానా గొప్ప ఆలోచనలే కారణం అన్నారు. ఆయన తన ఇంటిలోనే చదివి 5 భాషల్లో ప్రావీణ్యం సంపాదించిన మహనీయుడని, ఆజాద్ వంటి గొప్ప వ్యక్తుల గురించి విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఆయన ఆలోచనలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, డీఈవో పివిజె రామారావు, జెడ్పి సీఈవో కన్నమనాయుడు, డి.ఎస్.పి ఎండి అబ్దుల్ సుభాని, డివైఈవో శేఖర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం స్థానిక రాజుపేట మౌలానా ఆజాద్ టవర్ వద్ద మౌలానా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఆజాద్ కమిటీ వ్యవస్థాపకులు, మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ అచ్చేబా, తెలుగుదేశం నాయకులు సయ్యద్ ఖాజా, ఎండి ఇలియాస్ పాషా ,అబ్దుల్ అజీమ్, వైసీపీ నాయకులు అన్వర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి పురస్క రించుకుని సోమవారం జాతీయ విద్యాదినోత్సవం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్లబ్ జోనల్ చైర్పర్సన్ ఎండి ఇస్మాయిల్ కార్యాలయంలో అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి క్లబ్ అధ్యక్షుడు నేరెళ్ల తేజ, ముఖ్య అతిథి విశ్రాంత ప్రధానోపా ధ్యాయుడు హాసన్ అహ్మద్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా తేజ ఫౌండేషన్ బాధ్యుడు నేరెళ్ల వేణు సమకూర్చిన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, హా సన్ అహ్మద్ సమకూర్చిన పుస్తకాలు ఉర్దూస్కూల్ విద్యార్థులకు క్లబ్ తరపున పంపిణీ చేశారు. జోనల్ చైర్ పర్సన్ ఇస్మాయిల్, ఉర్దూస్కూల్ హెచ్ఎం సిలార్, క్లబ్ సెక్రటరీ రాంబాబు, సభ్యులు నల్లా శ్రీనివాసరావు, కిషోర్ పాల్గొన్నారు.

నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ క్షేత్రంలో గుడ్లవల్లేరు మండల ఆర్యవైశ్య సంఘం నూతన పాలక మండలి కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం ఆదివారం రాత్రి జరిగింది. కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సన్నిధి నాగ సాయి, కృష్ణా జిల్లా ఆర్యవైశ్య ప్రచార కమిటీ అధ్యక్షులు మాత వెంకటరంగ సుబ్బయ్య, జిల్లా ఆర్యవైశ్య సంఘ నాయకుల సమక్షంలో ప్రమాణ స్వీకార జరిగినది. అధ్యక్షులు గా కుంచపర్తి నాగ మురళి ఉపాధ్యక్షులు గాఆలమూరి ప్రసాదరావు కార్యదర్శి గా ఊటుకూరి బాల సుబ్రహ్మణ్యం సహాయ కార్యదర్శి గా: బెజవాడ వెంకట శ్రీనివాస రావు కోశాధికారి గా : ముప్పిడి హిమంత్ కుమార్ ప్రమాణ స్వీకారం ఇచ్చారు. వారికి పలువురు ఆర్యవైశ్యులు అభినందనలు తెలిపారు.

16న బహిరంగ వేలం

ప్రజాశక్తి - గుడివాడ : విజయవాడ ఎపిఎస్‌బిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల ప్రకారం గుడివాడలోని ఎపిఎస్‌బిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపో పరిధిలోని వివిధ ప్రభుత్వ మద్యం షాపులకు సంబంధించిన వివిధ వస్తువులకు ఈనెల 16వ తేదీ ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం వేయనున్నట్లు డిపో మేనేజర్ సిహెచ్ఎస్ విజయబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలాన్ని కృష్ణాజిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, గుడివాడ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో గుడివాడ జనార్ధనపురం లోని ఎపిఎస్‌బిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపోలో జరుగుతుందని అన్నారు. ఈ వేలంలో 103 ఫ్రీజర్లు (ఒక్కింటికి నిర్ణయించిన ధర రూ.22,680), 96 ఇన్‌వర్టర్ అండ్ బ్యాటరీస్ (ఒక్కింటికి నిర్ణయించిన ధర రూ.18,630), 107 క్యాష్ చెస్ట్‌లు (ఒక్కింటికి నిర్ణయించిన ధర రూ.6,120), 200 స్కానర్‌లు (ఒక్కింటికి నిర్ణయించిన ధర రూ.3,400), 107 క్యాష్ కౌంటింగ్ మెషీన్స్ (ఒక్కింటికి నిర్ణయించిన ధర రూ.810)లు వేలం వేస్తామన్నారు. వివరాలకు 7893130022, 9704377942 నెంబర్లను సంప్రదించాలన్నారు.

దేవాదాయ భూ సమస్యల పరిష్కారానికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న దేవాలయాలకు మౌలిక సదుపాయాలు కల్పించి అభివద్ధి పరిచేందుకు, ఏమైనా భూ సమస్యలు ఉంటే పరిష్కరిం చేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లాలోని దేవాదాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి దేవాలయాల వారీగా ఆస్తులు, ఆదాయ వివరాలతో పాటు సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం కార్యనిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు మాట్లాడుతూ తమ దేవాల యంలో వచ్చే భక్తులకు గదులు, మరుగు దొడ్లు అవసరం చాలా ఉందని వాటి ఏర్పాటుకు మాస్టర్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని కలెక్టర్కు వివరించారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలన్నారు. వివాదంలో ఉన్న భూమికి సంబంధించి కొలతలు కొలిచేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీకాకుళంలో చల్లపల్లి రాజా ఎస్టేట్ గ్రూపులో భాగంగా ఇనాం భూములు, సర్వీస్ భూముల ఎంత మేరకు ఉన్నాయో తెలియాల్సి ఉందని ఈవో తెలపగా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఆ భూములను తాసిల్దార్చే పరిశీలించే ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా దేవదాయ శాఖ అధికారి ఎన్ వి సాంబశివరావు, పలు దేవాలయాల కార్య నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ గ్రామసభ

ప్రజాశక్తి-మోపిదేవి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతుల ఉపయోగార్థం చేపట్టిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు చెప్పారు . సోమవారం మోపిదేవి మండలంలోని కోక్కిలిగడ్డ గ్రామపంచాయతీ కార్యా లయం వద్ద ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో భాగంగా ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ నాయక్ గ్రామంలో ఇప్పటికే గుర్తించబడిన పనుల వివరాలను తెలియజేశారు. వీటిపై ఉన్న అభ్యంతరాలను తెలియజేస్తూ, ఏమైనా పనులు చేపట్టాల్సి ఉంటే గ్రామసభ దష్టికి తీసుకురావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు దిడ్ల రాణి ,కార్యదర్శి వాకా రవికుమార్, సచివాలయ ఉద్యోగులు ,రైతులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులను ఎస్‌సిలుగా గుర్తించాలి

ప్రజాశక్తి - గుడివాడ : దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని కోరుతూ రాష్ట్రంలో 10లక్షల సంతకాలు సేకరించాలని ఎన్ఎఫ్‌డిసి నేషనల్ ఛైర్మన్ ఇందుపల్లి ఆనందకుమార్ పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక నాగవరప్పాడులో లింగవరం రోడ్డులోని రివైల్ పెంతెకొస్తు చర్చిలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ 5వ వార్షికోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన ఎన్ఎఫ్‌డిసి నేషనల్ ఛైర్మన్ ఇందుపల్లి ఆనందకుమార్, నేషనల్ ట్రెజరీ బిషప్ కె.శాంతిసాగర్, జాయింట్ సెక్రటరీ కొదమల ఎలిజా, సభ్యులు పి.వంప్రసాద్, ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ అధ్యక్షుడు జి.శ్యామ్‌బాబులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఉన్న దళితులు దేవాలయాలకు వెళ్తే వారు ఎస్సీలుగా అర్హులు కాదని అనాటి ప్రభుత్వాలు తెలిపారన్నారు. మతం తీసుకుంటే కులం మారదన్నారు. నేడు మన దేశంలో ఉన్న దళితులు ఎన్నో పోరాటాలు చేయడం వల్ల కేంద్ర ప్రభుత్వం కె.జి బాలకృష్ణన్ కమిషన్ ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిషన్ మన రాష్ట్రంలోకి త్వరలో వస్తుందన్నారు. దానికి దళిత క్రైస్తవులు 10లక్షల సంతకాలు సేకరించి బాలకృష్ణన్ కమిషన్ ముందు ఉంచాలన్నారు. ఈ సమవేశంలో పాస్టర్లు పాల్గొన్నారు.

భూముల రీసర్వే పై అవగాహన

ప్రజాశక్తి-మోపిదేవి : ఒకే సర్వే నెంబర్ లో ఇద్దరు ముగ్గురు రైతులు ఉన్న నేపథ్యంలో సబ్ డివిజన్ చేయడంతో పాటు భూముల రీ సర్వే గురించి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు మోపిదేవి మండల తాసిల్దార్ మేడపాటి శ్రీవిద్య పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో సర్వేయర్ రామకష్ణ రైతులకు అవగాహన కల్పించారు. సర్పంచి తుమ్మ సోమలమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ కే వరప్రసాద్ పర్యవేక్షణలో రైతులు పాల్గొన్నారు.

పాపారావుకు శుభాకాంక్షలు

పాపారావును సత్కరిస్తున్న ఎన్ఆర్ఐ బొబ్బా గోవర్ధన్

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితుడైన రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు చిలకలపూడి పాపారావుకు ఎన్నారై బో బ్బా గోవర్ధన్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం గోవర్ధన్ పాపారావును కలసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపి అవనిగడ్డ నియోజకవర్గం లోని అగ్నికుల క్షత్రియుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు మత్స్యకార గ్రామాలలో సదుపాయాల మెరుగుపరిచేందుకు సహకరించాలని కోరారు. అదేవిధంగా అవనిగడ్డ జనసేన పార్టీకి చెందిన పలువురు పార్టీ నాయకులు పాపారావును ఘనంగా సత్కరించారు. ఆదివారం రాత్రి అవనిగడ్డలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు మాట్లాడారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు బొచ్చు వెంకట్నాథ్ కార్యాలయంలో పాపారావుకు శాలువా కప్పి కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు.

గోనుగుంట్లకు అభినందనలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయం సంస్థ చైర్మన్‌గా నియమితుడైన గోనుగుంట్ల కోటేశ్వరరావుకు ముదునూరు టీడీపీ నాయకులు అభినందనలు తెలిపారు. రామలింగేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ పాలడుగు బాలాజీ ఆధ్వర్యంలో భాస్కర్, పలువురు పార్టీ నాయకులు గోనుగుంట్లను సోమవారం కలసి పుష్పగుచ్ఛం అందచేసి సత్కరించారు.

జాబ్‌మేళాలో 8 మంది ఎంపిక

ప్రజాశక్తి - గుడివాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి), జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ - సీడాప్, ప్రభుత్వ ఐటిఐ కళాశాల, సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 8 మంది ఉద్యోగాలు సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి గుడివాడలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించినట్లు జిల్లా వొకేషనల్ ఉపాధి కల్పన అధికారి సత్య బ్రహ్మం, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి పి.నరేష్ కుమార్, గుడివాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. గౌరీమణి సంయుక్తంగా తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తంగా 16 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని వారిలో 8 మంది ఎంపికయ్యారని చెప్పారు. ఈ కార్యక్రమంలో, స్థానిక కళాశాల టిపిఓ జయరాం, ఆనంద వేణుగోపాల్, కళాశాల సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఎపిఎస్ఎస్‌డిసి సంస్థ సిబ్బంది ఎన్.నాగాంజనేయులు, పి.శేషు బాబు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అప్రెంటిస్ మేళాలో 44 మంది ఎంపిక

గుడివాడ కెబిఆర్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఆవరణలో సోమవారం జరిగిన అప్రెంటిస్ మేళాలో 44మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ గౌరీ మణి తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 48 మంది హాజరు కాగా వారిలో 44 మందిని అప్రెంటీసులుగా ఎంపిక చేయడం జరిగినట్లు ఆమె చెప్పారు.

జాబ్ మేళాలో 18 మంది ఎంపిక

ప్రజాశక్తి- ఉయ్యూరు : ఏపీ నైపుణ్యాభివద్ధి సంస్థ, జిల్లా ఉపాధికల్పనశాఖ, డీఆర్డీఏ సీడాప్, నేక్ సెంటర్ ఆధ్వ ర్యంలో స్థానిక నేక్ సెంటర్లో సోమవారం నిర్వహించచన జాబ్‌మేళాలో వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు 18 మంది ఎంపికైనట్టు జిల్లా వొకేషనల్ ఉపాధి కల్పన అధికారి సత్యబ్రహ్మం, .జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి పి. నరేశ్ కుమార్ తెలిపారు. బిజెడ్బ్లుర్వ్ ప్రైవేట్ లిమిటెడ్, పేటీఎం వంటి కంపెనీల ప్రతినిధులు హాజరై 35 మందికి ఇం టర్వ్యూలు నిర్వహించగా 18మంది ఎంపికైనట్టు తెలిపారు. నైపుణ్యాభివద్ధి సంస్థ జి ల్లా నియామక అధికారి తుర్లపాటి మధు, నేక్ సెంటర్ ఇన్చార్జ్ రవిసుధాకర్, వై. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన వారితో నిర్వాహకులు

జిల్లా ఆర్యవైశ్య కమిటీ చైర్మన్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

స్విమ్మర్స్ సన్మానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మాస్టర్స్ ఆక్వాటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ఈ నెల 10న రాజమహేంద్రవరం మున్సిపల్ స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించిన 7వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్స్ పోటీల్లో జగ్గయ్యపేట స్విమ్మర్స్ విజయ దుందుభి మోగించారు. పలు విభాగాల్లో మొత్తం 82 పతకాలు సాధించి ఆల్ టైమ్ రికార్డ్ సృష్టించారు. ఈ పోటీల్లో జగ్గయ్యపేట ఆర్యవైశ్యులు యన్నాకుల రాంబాబు పసిడి 1, రజిత 1 కాంస్యం 1, యన్నాకుల ఉషారాణి పసిడి -3 కాంస్యం 1 సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మీడియా కమిటీ చైర్మన్ కె.సోమేశ్వరరావు ఆధ్వర్యంలో దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షురాలు వాసా నాగమణి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం.లక్ష్మి, జిల్లా ఆర్యవైశ్య బిల్లింగ్ కమిటీ చైర్మన్ పేరూరి లక్ష్మీనరసింహారావు, ఆర్య వైశ్య మండల సంఘం మాజీ అధ్యక్షులు తుమ్మేపల్లి వెంకటేశ్వరరావు, పెనుగొండ రామకృష్ణ, వాసవి క్లబ్ ప్రతినిధులు రాయపూడి శ్రీకాంత్, గోనుగుంట్ల ధనంజయ్, తదితరలు పాల్గొన్నారు

మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య

సిపిఎస్ రద్దు చేయాలి : సుందరయ్య

ప్రజాశక్తి - గంపలగూడెం : రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ వెంటనే రద్దు చేయాలని జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశం జరిగింది. జి.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుందరయ్య మాట్లాడుతూ, జిఒ నెంబర్ 117ను కూడా రద్దు చేయాల్సిందేనని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ఎన్నిక అంశాలపై చర్చించారు. ముందుగా సంఘం పటిష్టంగా ఉండాలంటే పాటించాల్సిన వివిధ అంశాలపై సుందరయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, సహజక్షరాలు అపర్ణ, జిల్లా రైతు సంఘం కార్యదర్శి చెరుకు వీరారెడ్డి, కౌలురైతుల సంఘం అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి, ఎం కుటుంబరావు, మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పి.ఏడుకొండలు, మాజీ కార్యదర్శులు, అధ్యక్షులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రఘునందన్‌కు పురస్కారం

ప్రజాశక్తి - తిరువూరు :

ప్రముఖ కవి, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి రేపాక రఘునందన్ జాతీయ కవితా పురస్కారానికి ఎంపికయ్యారు. ఎక్స్‌రే సాహితీ సంస్థ జాతీయ స్థాయిలో నిర్వహించిన వచన కవితల పోటీలలో తమ ఊరి గొడుగ్గై కవితను రాసిన రఘునందన్‌కు ఉత్తమ కవితా పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని ఈ నెల 17న విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ హాల్‌లో ప్రదానం చేస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు కొల్లూరి, ప్రధాన కార్యదర్శి బి.ఆంజనేయ రాజు చెప్పినట్లు రఘునందన్ సోమవారం తెలిపారు.

ఫినో బ్యాంక్ సేవింగ్ అకౌంట్ 'గుల్లక్' ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఖాతాదారులతో పొదుపు (సేవింగ్) చేయించడమే లక్ష్యంగా సేవింగ్ అకౌంట్ 'గుల్లక్' ప్రారంభించినట్లు ఫినో పేమెంట్స్ బ్యాంక్ జోనల్ హెడ్ మహ్మద్ ఇనాయతుల్లా తెలిపారు. నగరంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకింగ్ ప్రక్రియను సులువుగా, సరళంగా, సౌకర్యవంతంగా మార్చామన్నారు. ఇప్పుడు ఖాతాదారులు తమ సేవింగ్స్‌ను ఆదా చేయడంపై దృష్టి పెట్టామన్నారు. ఖాతాదారుల ప్రత్యేక అవసరాలను తీర్చడంలో భాగంగా అనేక ప్రయోజనాలు అందించేందుకు ఈ అకౌంట్ ప్రారంభించామని తెలిపారు. ఫినో బ్యాంక్ 25 వేల మర్చంట్ పాయింట్లలో దేనిలోనైనా గుల్లక్ ఖాతా తెరవవచ్చన్నారు. రూ.వెయ్యి కనిష్ట ఖాతా బ్యాలెన్స్‌తో ఖాతాదారులు వార్షిక ప్లాన్ రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఎటువంటి ఛార్జీలు లేకుండా నగదు డిపాజిట్లు చేయవచ్చన్నారు. మెట్రోయేతర ప్రదేశాలలో ఏడు ఉచిత ఏటీఎం లావాదేవీలను పొందొచ్చని తెలిపారు. రూపే డెబిట్ కార్డు ఆఫర్లను ఆస్వాదించవచ్చన్నారు. కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా కనీస ఖాతా బ్యాలెన్స్ మాఫీ కూడా ఉందన్నారు. ఇందులో భాగంగా ఖాతాదారులు నెలలో

కనీసం రూ.500 విలువైన ఐదు యుపిఐ లావాదేవీలు ఫినోపే మొబైల్ యాప్ ద్వారా చేయడం గానీ, ఫినో భాగస్వామ్య బ్యాంకు ద్వారా కనీసం రూ.5000 ఒక సంవత్సరం ఫిక్స్ డిపాజిట్ చేయడం గానీ, ఖాతాలో ఏదైనా ప్రభుత్వ సంక్షేమ పథకం క్రెడిట్ కావడం గానీ ఉండాలన్నారు. ఈ మూడింటిలో ఏ ఒక్కటి ఉన్నా ఖాతాలో రూ.వెయ్యి కన్నా తక్కువ బ్యాలెన్స్ ఉన్నా కనీస బ్యాలెన్స్ రుసుములు ఉండవన్నారు. గుల్లక్ (పిగ్గీ బ్యాంక్) ప్రాముఖ్యత కలిగినదని చెప్పారు.

చదువుతో పాటు అన్ని రంగాలపై ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులకు చదువుతోపాటు వినోదాన్ని అందించడం అభినందనీయం అని పలువురు వక్తలు అన్నారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిస్తూ మరోపక్క పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత స్థాయిలో ఉన్న మల్టీప్లెక్స్ సినిమా హాల్లో సినిమాను చూపించడంతో, వారిలో మనోధైర్యాన్ని పెంపొందించి మానసిక ఉల్లాసాన్ని కల్పించడమే తమ లక్ష్యమని చెప్పారు. రౌండ్ టేబుల్ ఇండియా శాఖ విజయవాడ రౌండ్ టేబుల్, లేడీస్ సర్కిల్, అమరావతి రౌండ్ టేబుల్, లేడీస్ సర్కిల్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని సుమారు 250 మంది విద్యార్థులకు పివిపి మాల్‌లోని సినీ పోలీస్ థియేటర్లో సోమవారం వేర్ ఇన్ చోటా భీమ్ సినిమాను ప్రదర్శించి, విశ్రాంత సమయంలో విద్యార్థులకు తినుబండరాలు అందజేయడంతో పాటు పెన్సిల్ బాక్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయవాడ రౌండ్ టేబుల్ లేడీస్ సర్కిల్ ఛైర్ పర్సన్ అలేఖ్య మాట్లాడుతూ సినీపోలీస్, రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ, లేడిస్ సర్కిల్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం దేశంలోని 38 పట్టణాలలో పదివేల మంది పైగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సినిమా చూపించామన్నారు. అనంతరం రౌండ్ టేబుల్ ఇండియా ఏరియా చైర్మన్ అశ్విన్, వైస్ చైర్మన్ కౌశిక్ సినిపోలీస్ మేనేజర్

విద్యార్థులకు బాక్సులు అందజేస్తున్న దృశ్యం

మురళి కృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు. పిల్లల్లో మానసిక ఉల్లాసాన్ని కల్పించడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఒకేసారి 30 వేల మంది చిన్నారులకు వేర్ఇన్ చోటా భీమ్ సినిమాను ప్రదర్శించామని తెలిపారు. తమ సంస్థ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతూ సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అమరావతి రౌండ్ టేబుల్ ఛైర్ పర్సన్ సమీక్ష, విజయవాడ సర్కిల్ చైర్మన్ వెంకట్, రౌండ్ టేబుల్ ఇండియా ప్రతినిధులు కాట్రగడ్డ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు పెన్షన్లు పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - విజయవాడ : ఆశ వర్కర్లకు నిలిపివేసిన వితంతు ఒంటరి మహిళా పెన్షన్లను పునరుద్ధించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల, జిల్లా ఉపాధ్యక్షులు టి.హవేలీ, కుమారి డిఆర్ఒ, లక్ష్మీ నరసింహను కలిసి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు, గర్భిణీ/బాలింతలకు, పసిపిల్లలకు, నిరంతరం ఆరోగ్యపరమైన సేవలందించడంలో ఆశ వర్కర్ల కీలకపాత్ర పోషి పోషిస్తున్నారని అన్నారు. ఆశ వర్కర్లందరూ దళిత బలహీన వర్గాలకు చెందిన పేద మహిళలని ప్రభుత్వం వీరికి చెల్లించేది, కనీస వేతనం కాదని, గౌరవ వేతనం మాత్రమే ఇచ్చి పని చేయించుకుంటున్నారని ఆమె అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ, పెన్షన్, వంటి సౌకర్యాలుఏవి వీరికి వర్తించడం లేదని, చివరికి చనిపోతే మట్టి ఖర్చులు కూడా లేని దయనీని పరిస్థితిలో ఆశ వర్కర్లు జీవనం కొనసాగిస్తున్నారని

వినతిపత్రం ఇస్తున్న కమల

ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని అర్హులైన ఆశ వర్కర్ల అందరికీ ఒంటరి మహిళ వితంతు పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం, ఈ నెల 18న, విజయవాడ సెంటర్ వద్ద జరిగే ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

హ్యాండ్ బాల్ టోర్నీలో కృష్ణా బాలికల జట్టు విజయకేతనం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రెండు రోజులుగా విజయవాడ పటమట బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న 68వ పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ 17 బాలికల హ్యాండ్ బాల్ పోటీలు సోమవారంతో ముగిశాయి. ఉత్సాహంగా ఉత్కంఠ భరితంగా జరిగిన తుది పోరులో కృష్ణా బాలికలు అసమాన క్రీడా నైపుణ్యం ప్రదర్శించి గెలుపు సొంతం చేసుకున్నారు. ద్వితీయ స్థానంలో శ్రీకాకుళం, తృతీయ స్థానంలో విజయనగరం నిలిచాయి. పోటీలకు అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. కృష్ణా జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జి.ఎస్తేరు రాణి, లయన్స్ క్లబ్ జ్యూరీ మిరియాల వెంకటేశ్వరరావు, స్టాఫ్ సెక్రటరీ లాల్ మధు, పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్.దుర్గారావు, విజేతలు ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు. వారు మాట్లాడుతూ క్రమ శిక్షణ, పట్టుదలతో విద్యార్థులు రాణించాలని తెలిపారు.

క్రాస్ కంట్రీ పోటీల్లో కెవిఆర్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - నందిగామ : కృష్ణా యూనివర్సిటీ అంతర కళాశాలల క్రాస్ కంట్రీ పోటీలు డిఎఆర్ కాలేజీ నూజివీడులో ఈ నెల 8,9 తేదీల్లో జరిగాయి. ఈ పోటీల్లో నందిగామ కాకాని వెంకట రత్నం కళాశాల విద్యార్థి నాగ పవన్ కుమార్ ఫైనల్ బిఎ మొదటి స్థానం సాధించారు. నందిగామ కె.వి.ఆర్ కళాశాల పాలకవర్గ అధ్యక్షులు యర్రంరెడ్డి బాబూరావు పాలకవర్గ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ వాసిరెడ్డి గోపాలకృష్ణమూర్తి, ప్రిన్సిపల్ డాక్టర్ రాయప్ప, నాగపవన్ కుమార్‌కు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.

విజేతను అభినందిస్తున్న ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య

పవర్ లిఫ్టింగ్ విజేతకు అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట:

పట్టణంలో లిటిల్ ఏంజిల్స్ స్కూల్‌లో అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న పోటీల్లో జగ్గయ్యపేట పట్టణం 15వ వార్డు చెరువు బజారునకు చెందిన శీలం గోపి పవర్ లిఫ్టింగ్ సీనియర్స్ బాడీ వెయిట్ 93 కేజీల విభాగంలో మొదటి బహుమతి గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా సోమవారం గోపి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోపిని తాతయ్య అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలతో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఇర్రి నరసింహారావు, ఎల్.నాగేశ్వరరావు, ఎం.రమణ, టి.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.